ప్రజాశక్తి

బుధవారం 11 అక్టోబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

దసరా ఉత్సవాలకు వేగంగా ఏర్పాట్లు

దేవాదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల్ వలవెన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈనెల 15 నుండి 23 తేదీ వరకు నిర్వహించే దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్ కరికల్ వలవెన్ తెలిపారు. ఆయన మంగళవారం కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, ఆలయ ఇవో భ్రమరాంభ ఇతర అధికారులతో వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డిలో గల దేవాదాయ శాఖ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా కరికల్ వలవెన్ మాట్లాడుతూ ప్రతి రోజూ దాదాపు 50 వేల నుండి 60 వేల మంది వరకు దుర్గమ్మను దర్శించుకునే అవకాశం ఉందన్నారు. 20న మూల నక్షత్రం రోజున 1.5 లక్షల నుండి 2 లక్షల మంది వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి నుండి, భవానీపురం నుండి వచ్చే వారికి కుమ్మరిపాలెం సెంటర్ హెడ్ వాటర్ వర్క్ నుండి క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కెనాల్ రోడ్డులోని వినాయక గుడి వద్ద నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్లు మోడల్ గెస్ట్ హౌస్ ఎదురుగా కొండ పక్క నుండి టోల్‌గేట్ మీదగా ఇంద్రకీలాద్రిపైకి చేరుకునేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అయితే ఇటీవల కొండ చరియలు విరిగిపడిన నేపథ్యంలో క్యూలైన్లను మోడల్ గెస్ట్ హౌస్ వద్ద ఎడమ వైపుకు మళ్లించి ఫ్లై ఓవర్ కింద నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జి పైనుండి ఘట్ రోడ్డు మీదగా (మిగతా 6లో)

సిఎం జగన్మోహనరెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న మంత్రి కొట్టు, వెలంపల్లి, కరికన్, సత్యనారాయణ, రామారావు, రాంబాబు

సిఎంకు ఆహ్వాన పత్రిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకూ జరిగే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు రావాలని మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆహ్వానించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయనను డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ స్పెషల్ సీఎస్ కరికరన్ వలవన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, దుర్గగుడి నూతన ఇఓ కేఎస్ రామారావు, ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

సాగు భూములకు నీరు లేదు

- వర్షాభావంతో ఎండుతున్న పంటలు
- కనిపించని సాగర్ జలాలు
- మరమ్మతులకు నోచని ఎత్తిపోతల పథకాలు

నందిగామలో నీరు లేక ఎండిపోతున్న మిర్చి పంట



ప్రజాశక్తి - నందిగామ : వర్షాభావంతో ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ ప్రాంతంలో మిర్చి, పత్తి, అపరాలు, మాగాణి పంటలు ఎండిపోతున్నాయి. గత వారం పది రోజుల నుండి ఇక్కడ వర్షాలు కురవలేదు. వేదాద్రి, కంచల ఎత్తిపోతల పథకాలు పూర్తిగా మరమ్మతులకు గురవడంతో కంచెల- ఏటూరు మేజర్ కాల్వలకు చుక్కనీరు రావడంలేదు. ఎన్ఎస్‌పి సాగర్ కాల్వలకూ నీరు రావడంలేదు. దీంతో మిర్చి, పసుపు, మాగాణి, పత్తి పంటలు ఎండిపోతున్నాయి. భూములు నెర్రెలిస్తున్నాయి. ఎన్ఎస్‌పి ఆయకట్టు పరిధిలో సుమారు 10 వేల ఎకరాలకుపైగా పత్తి, మిర్చి, మాగాణి, అప్పరాల పంటలు సాగవుతున్నాయి. రెండు నెలల క్రితం (మిగతా 6లో)

నందిగామ మండలంలో నీరులేక ఎండిపోయిన ఏటూరు మేజర్ కాల్వ

పంటలు ఎండిపోతున్నాయి

డి.వెంకటేశ్వరరావు, మిర్చి రైతు, పెద్దవరం



వారం పది రోజులకుపైగా వర్షాలు లేకపోవడంతో పంటలు నిలువునా ఎండిపోతున్నాయి. మిర్చి పంట సైతం పూర్తిగా ఎండిపోతోంది. పంట సాగుకు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పట్టాను. ఏం చేయాలో అర్థం కావడంలేదు.

వేదాద్రి ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేపట్టాలి

రామారావు, రైతు, చెరుకుంపాలెం

వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు గురై రెండేళ్లు దాటింది. పాలకులకు రైతాంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే మరమ్మతులు చేయించి తక్షణమే సాగునీరందించాలి.

గన్నవరం నియోజకవర్గంలో

నేటి నుండి సిపిఎం 'ప్రజా రక్షణ భేరి యాత్ర'

జంక్షన్లో ప్రారంభించనున్న పార్టీ రాష్ట్ర నేత వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 11 నుండి 16 తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యాన 'ప్రజా రక్షణ భేరి యాత్ర' నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, టి.లక్ష్మణస్వామి తెలిపారు. ఈ యాత్ర ఈనెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు హనుమాన్‌జంక్షన్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారని, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు పాల్గొంటారని తెలిపారు. 12వ తేదీ వరకు బాపులపాడు మండలంలో కొనసాగుతుందని, 13, 14 తేదీల్లో ఉంగుటూరు మండలంలో, 15, 16 తేదీల్లో గన్నవరం మండలంలో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. 16న గన్నవరంలో పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిత్యావసరాలన్నీ చౌక డిపోల ద్వారా ఇవ్వాలని, కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులిచ్చి పంట రుణాలు, ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని, పోలవరం కాల్వపై లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి మెట్ట భూములకు సాగునీరివ్వాలని డిమాండ్ చేస్తూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి వేతనాలను రూ.200 నుండి రూ.600లకు పెంచాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ జిఒ ప్రకారం పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని, జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున లబ్ధిదారులకు ఇవ్వాలని, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని, పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని, వారందరికీ భూమిని అప్పగించాలని పాదయాత్రలో తమ డిమాండ్లుగా ఉన్నాయని తెలిపారు.

12లోపు కళాకారుల గుర్తింపు కార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో వివిధ కళా రూపాలలో సేవలందిస్తున్న కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డుల కొరకు ఈనెల 12వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ . డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న సుమారు150 మందిపైగా కళాకారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసినట్లు చెప్పారు. అర్హులైన కళాకారులు ధరఖాస్తుఫారంతో పాస్‌పోర్టు సైజు ఫోటో, ఆధార్ కార్డు, కులధృవీకరణ పత్రం, కళను ప్రదర్శించిన సమయంలో తీసుకున్న ఫోటో, కుటుంబసభ్యుల ధృవీకరణపత్రం జత చేసి దరఖాస్తును స్థానిక తహశీల్దారుతో ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులను విజయవాడ గోపాలరెడ్డి రోడ్డు స్టేట్ గెస్ట్ హౌస్ ఆవరణలోని యు.సురేంద్రనాథ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ ఎన్‌టిఆర్ జిల్లా వారి కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ కోరారు.

నగరంలో క్రెడిట్ క్యాంపులు

వార్త 6లో

ఘంటసాల సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన దసరా సాంస్కృతికోత్సవాల్లో కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు

ఉత్సాహంగా సాంస్కృతిక సంబరాలు

- అలరించిన కోలాటాలు
- ప్రత్యేక ఆకర్షణగా బతుకమ్మ ఆట పాట
- ఆకట్టుకున్న శాస్త్రీయ, జానపద నృత్యాలు

నగరంలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ఆడిటోరియంలో మంగళవారం దసరా సాంస్కృతికోత్సవాలు ప్రారంభమయ్యాయి. దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో 'దసరా సాంస్కృతికోత్సవాలు' పేరుతో నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోలాటం, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యాలు, బతుకమ్మ ఆట పాటలతో ఈ ఉత్సవాలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. సుమారు 27 మహిళల కోలాట బృందాల నృత్యాలు మన సాంప్రదాయలను గుర్తుచేస్తూ సాగాయి. ఒకేసారి వందల సంఖ్యలో మహిళలు లయ బద్ధంగా కోలాటం చేస్తూ, వివిధ పాటలతో అలరించారు. సాంస్కృతిక ఉత్సవాల్లో బతుకమ్మ ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్లో సుమారు 30 మంది మహిళలు, యువతులు 100కి పైగా కళాకతులను ప్రదర్శనకు ఉంచారు.

(వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ 8వ పేజీల్లో)

దుర్గమ్మను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి శ్రీ అమ్మవారి దర్శనార్థం మంగళవారం ఆలయానికి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - నందిగామ : ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని నందిగామ జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పి.తిరుమలరావు పేర్కొన్నారు. బుధవారం వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా నందిగామ నెహ్రూ నగర్ భవిత కేర్ సెంటర్‌లో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.తిరుమలరావు హాజరయి కేర్ సెంటర్‌లోని చిన్నారులకు బిస్కెట్, క్రేయన్స్ అందించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బిల్లపాటి భాస్కర్‌రావు, ఎపిపి ఈశ్వరప్రగడ రంగారావు, ఎజిపి మట్టా ప్రసాద్, న్యాయవాది కొమ్మినేని మౌలేశ్వరరావు, ఈశ్వర ప్రగాఢ శేషగిరిరావు, కేర్ సెంటర్ నిర్వాహకులు రిసోర్స్ పర్సన్ కె.వి.ఎన్.మల్లేశ్వరరావు, శారద, వాలంటీర్ అనూష పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గడపగడపకూ కార్యక్రమంలో సామినేని

పెనుగంచిప్రోలు : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. తూర్పు దళిత వాడా సచివాలయం 2 పరిధిలో మంగళవారం గడప గడపకు వైసిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవన, రైతు భరోసా, వివిధ రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలు, వంటి ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. తూర్పు దళిత వాడాలో త్రాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీలు ఇంటింటికీ మంచి నీటి కుళాయి తొందరలోనే అందిస్తున్నాని ఈప్రాంత వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, జెడ్పీటీసీ నాగమణి, ఎంపీపీ గాంధీ, మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవి కుమార్, వార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

డ్రెయినేజీల్లో చెత్త తొలగింపు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఎన్టీఆర్ జిల్లా డిపి జయచంద్ర గాంధీ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండల గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సీ ఏరియాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను, మురుగునీటిని తొలగించారు. అలాగే రహదారి వెంట ఉన్న ముళ్లపొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి బి శ్రీనివాస్, ఎంపిడిఓ విష్ణు ప్రసాద్, ఈఓపిఆర్డీ బి శ్రీనివాసరావు, సర్పంచ్ మల్లాది రాణి పంచాయతీ కార్యదర్శి డా.రవికుమార్, ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత సేవా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని హోమ్ అప్లయెన్సెస్‌లో అన్ని రకాలైన వస్తువులను అందించాలనే ఉద్దేశంతో ఈనెల 9వ తేదవీ నుండి 14వ తేదీ వరకు ఉచిత సేవా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బిఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ సంస్థ ఇన్‌ఛార్జి ఎం.సాంబయ్య తెలిపారు. నగరంలోని బిఎస్‌హెచ్ హోమ్ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. విడి భాగాలు, ఉపకరణాలు, వినియోగ వస్తువులపై ప్రత్యేక తగ్గింపు, బోష్ సిమెన్స్ ఉపకరణాలుపై ఆఫర్లు ఉంటాయన్నారు. డిస్కేలర్లు, డిటర్జెంట్లు, డిష్ వాషర్ టాబ్లెట్‌లు, డస్ట్ కవర్లు, పీడెస్టల్స్ వంటి వినియోగ వస్తువులకు లేబర్‌ఛార్జీలు లేకుండా అందించనునకనట్లు తెలిపారు. రానున్న పండుగల సందర్భంగా వినియోగదారులకు మంచి సేవలను అందించాలనే సంస్థ ఉద్దేశంతోనే ఈఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు.

మెస్ బిల్లులు విడుదల చేయాలి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్

ప్రజాశక్తి - నందిగామ : పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ హాస్టల్ మూసివేతకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిపారు. కాలేజీ హాస్టల్స్‌కు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని, నాడు – నేడు ద్వారా హాస్టల్ అభివద్ధి చేయాలని అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ బాట కార్యక్రమం చేపట్టిందన్నారు. నందిగామ నియోజకవర్గంలో వీరులపాడు, నందిగామ, కంచికచర్ల బాలుర వసతిగహం, నందిగామ పట్టణంలో ఉన్నా ఎస్.సి సాంఘిక సంక్షేమ బాలురు వసతి గహాన్ని, బాలికల ఎస్టీ గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించి విద్యార్థులుతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ వైస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు సరైన సదుపాయాలు, నిధులు మంజూరు చేయకపోవడం, సదుపాయాలు కల్పించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్. జాహిదా, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యుడు మాధవ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

వరిలో కేళీలను గుర్తించాలి

ప్రజాశక్తి వత్సవాయి : వరి పంట చిరు పొట్ట దశలో ఉందని కేళీలు ఏమైనా గుర్తించినట్లయితే వాటిని తొలగించుకోవచ్చని విజయవాడ జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మనీషా అన్నారు. మంగళవారం మండలంలోని మంగోల్లు గ్రామంలో ఆర్.బి.కెలో వరిలో గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు ఫౌండేషన్ విత్తనాలు సరఫరా చేయటం జరిగిందని తెలిపారు. పంట మార్పిడి సహాయంతో వరి కోత యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తే వరి కోత యంత్రం ద్వారా ఇతర రకాల విత్తనాలు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవడం వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వి.రవికుమార్ విఎఎ వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

కళ్లకు నల్ల రిబ్బన్లతో నిరసన

ప్రజాశక్తి మైలవరం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ మంగళవారం స్థానిక నూజివీడు రోడ్‌లో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాత పోతురాజు, దూరు బాలకష్ణ, బాబురావు, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** చంద్రబాబుపై సీఎం జగన్ పం కేసులకు భయపడేది లేదని నందిగామ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఖండించారు. తన కార్యాలయంలో మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో దీక్ష శిబిరం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత ఒకటి కేసులు పెడుతున్నారన్నారు.

మానసిక ఆరోగ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఆర్కే అయోధ్య

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మానసిక ఆరోగ్యంతో ఉన్నప్పుడే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లుగా భావించాల్సి ఉంటుందని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్కే అయోధ్య అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 'మానసిక ఆరోగ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం' అంశంపై ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హజరైన డాక్టర్ ఆర్కే అయోధ్య మాట్లాడుతూ ఇటీవల మానసిక ఆరోగ్యంపై ప్రపంచ వ్యాపితంగా ప్రాధాన్యత పెరిగిందన్నారు. విద్యార్థులు మానసికంగా ధడంగా ఉన్నపుడే చక్కని విజయాలు సొంతమవుతాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ వికాసానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వీ శేషగిరిరావు, డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల కు నిలయంగా మారిన సచివాలయం బాత్రూమ్స్

కుక్కలను నియంత్రించండి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం లింగాలపాడు గ్రామ సచివాలయం బాత్రూమ్స్ కుక్కలకు నిలయంగా మారాయి. సచివాలయం సిబ్బంది గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉంచటంతో పాటు సచివాలయం బాత్రూమ్స్ కూడా అపరిశుభ్రంగా ఉంచుకున్నారు. కనీసం విఐపిలు వెళ్లే బాత్రూమ్ తాళం వేసి సచివాలయంకు వచ్చిన ప్రజలకు వినియోగించే బాత్రూమ్ అపరిశుభ్రంగా ఉంచటంతో దుర్గంధం వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న పోతిన మహేష్

కొండ ప్రాంత వాసుల అభివృద్ధిపై చొరవ చూపాలి

ప్రజాశక్తి - భవానీపురం : కొండప్రాంతాల నివాసితులకు మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధిపై మున్సిపల్ కమిషనర్ పుండ్కర్ తగిన చర్యలు తీసుకోవాలని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం 45వ డివిజన్‌లోని కొండప్రాంతంలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లినా ప్రజలు మెట్లు, రోడ్లు, సైడు కాల్వలు, రిటైనింగ్ వాల్స్ లేకపోవడం వంటి సమస్యలను చెబుతున్నారని అన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దసరా ఉత్సవాల సమయంలో దుర్గగుడి ఇఒల బదిలీ చాలా గందరగోళంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్ము రాంబాబు, బొమ్ము గోవింద లక్ష్మి, శనివారపు శివ, క్రిష్, కూర్మారావు, రాము గుప్తా, కళ్యాణ్,అఖిల తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో మందుల పంపిణీ

ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న సామినేని

ప్రజాశక్తి-గంపలగూడెం: మంగళవారం అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 723 మంది పాల్గొన్నట్లు ఎంపిడిఒ వైపి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ వైసిపి నాయకులు మందపాటి ఉమామహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ బజ్జూరి చంద్రశేఖర్ ప్రారంభించారు. హాజరైన ప్రజలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు శతి, సురేష్ మరియు ఇతర సిబ్బంది సేవలందించారు. **కంచికచర్ల :** కంచికచర్ల గ్రామ పంచాయతీ సచివాలయం 3 పరిధిలో ఎంపిడీఓ కె బాల శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని బాయ్స్ హై స్కూల్‌లో 12,13,14 సచివాలయాలకు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను మంగళవారం ప్రారంభించారు. ఐదు దశలుగా జరిగే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **రెడ్డిగూడెం :** శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలు మేరకు అన్నేరావు పేటలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసిపి సీనియర్ నాయకులు, జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. **నందిగామ :** పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, పెద్దవరం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జగనన్న సురక్ష కేంద్రాలను నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. **మైలవరం :** ప్రజారోగ్య పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని పుల్లూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును మంగళవారం ప్రారంభించారు.

యుటిఎఫ్ ఉద్యమ నాయకులు లక్ష్మీనారాయణ మృతి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుటిఎఫ్ ఉద్యమ సీనియర్ నాయకులు గోకినేని లక్ష్మీనారాయణ అనారోగ్యం కారణంగా సోమవారం అర్ధరాత్రి మరణించారు. ప్రస్తుతం ఆయన వయసు 76 సంవత్సరాలు 1966లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరారు. 2005లో ఉద్యోగ విరమణ చేశారు. విజయవాడ నగరంలో కృష్ణాజిల్లాలోనూ ఉపాధ్యాయ సంఘంలో యుటిఎఫ్ నిర్మాణం ప్రారంభం నుండి ముఖ్య కార్యకర్తగా పనిచేస్తూ అన్ని ప్రజా సంఘాల ఉద్యమాలు, కమ్యూనిస్టు ఉద్యమాలలోనూ చురుకుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోడూరి నారాయణరావు, ఎ.వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, ముత్తారావులకు అన్ని విధాలుగా సహకారం అందించారు. లక్ష్మీనారాయణకు ఇరువురు కుమార్తెలు కరుణ, కవిత ఉన్నారు. నగరంలోని బృందావన్ కాలనీలోని వారి నివాసంలో లక్ష్మీనారాయణ భౌతిక కాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్. బాబూరావు సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు, సిహెచ్. నరసింగరావులు తమ సంతాపం తెలిపారు.

నివాళులర్పిస్తున్న బాబూరావు, డివి.కృష్ణ

ఉపాధిని దెబ్బతీసే సర్క్యులర్‌ను రద్దు చేయండి

మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద విఒఎల ధర్నా

మచిలీపట్నం ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్న విఒఎలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విఒఎల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విఒఎల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద వివోఏలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.ధనశ్రీ మాట్లాడుతూ వివోఎల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమాఖ్య లో మెర్జ్ చేయటం వలన వేలాదిమంది వివోఏలకు ఉపాధి పోతుందన్నారు. ఇది మానవ వనరులకు విగాథమని వివోఏ ల ఉపాధికి నష్టం లేకుండా వివోఎల మెర్జ్ ఎక్కువ సంఘాలు ఉన్న వివో ల నుండి తక్కువ సంఘాలు ఉన్న వివో లకు సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి రాజకీయ జోక్యము ఉండకూడదన్నారు. ఉపాధి కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించాలన్నారు. వయసు పైబడిన వారికి అనారోగ్యంతో ఉన్నవారికి వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి వివోఏ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అనేకమంది వివోఏలు మరణించడం, ఆత్మహత్య చేసుకోవటం జరిగిందని దీనికి కారణం ప్రభుత్వ అధికారులు ఒత్తిడిలు,రాజకీయ వేధింపులే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి హెల్పర్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి మాట్లాడుతూ వివోఏల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కొరకు చేసే ఉద్యమాలకు అంగన్వాడి హెల్పర్ అండ్ వర్కర్స్ యూనియన్ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే గోపాల్‌రావు, మచిలీపట్నం సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు, ఎండి యూనస్ తదితరులు పాల్గొన్నారు.

కెయులో ప్రథమ చికిత్సా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సా కేంద్రం ను మంగళవారం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాలలు ఉన్నాయి అని చెప్పారు. వీటి పరిధిలో 1250 మందికి పైగా విద్యార్థులు చదువుతున్న పరిస్థితుల్లో ఫస్ట్ అయిడ్ సెంటర్ అవసరం ఎంతైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రార్ డా బ్రహ్మచారి మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఒక జిఎన్ఎమ్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందర కష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి కోమలా నగరులో గత కొన్ని దశాబ్దాలుగా అపరిష్కతంగా ఉన్న మురుగునీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం గ్రామపంచాయతీ సాధారణ నిధులు రూ.3 లక్షలతో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పనులు ప్రారంభించారు. కోమలా నగర్ ఎదురుగా ఉన్న జడ్పీ హైస్కూల్ వైపు రోడ్డు కింద నూతన తూము కల్వర్టు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. తద్వారా కోమలా నగర్ వీధుల మురుగును చిల్లలవాగులోకి మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు, వేముల శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష' శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం గొల్లనపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వంశీతో పాటు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి అధ్యక్షతన జరిగిన సభలో వంశీ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్యం చేరువ చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఆరోగ్య కార్యకర్తలను పంపించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నారని తెలిపారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తన కార్యాలయంలో చెప్పాలని వారికి ప్రభుత్వం నుంచి వైద్య చికిత్సలు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎలిజబెత్ రాణి, ఎంపీపీ అనగాని రవి, ఏఎంసీ చైర్మన్ అంజనీ కుమారి, ఎండిఓ సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని డోకిపర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన శిబిరంలో 631 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, సర్పంచ్ గోసాల జ్యోతి, కౌతవరం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ శ్రావ్య, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఈవోపీఆర్టి వి.దిలీప్ కుమార్, డిప్యూటి తహశీల్దారు కనకదుర్గ పాల్గొన్నారు. **చల్లపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరంలో కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటమే ధ్యేయంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చేకు చినరాట్నాలు, ఈఓఆర్డి అశోక్, పంచాయతీ ఈవో ఆకుల సాంబశివరావు పాల్గొన్నారు.
తోట్లవల్లూరు : పెనమకూరు గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి నందేటి గంగాభవానీ ప్రారంభించారు. జడ్పీటీసీ జొన్నల రామమోహనరెడ్డి, కనకవల్లి సర్పంచ్ నరసింహ శర్మ, ఎంపీటీసీ మధుబాబు, ఎంపీడీఓ స్వర్ణలత, తహసీల్దార్ కుసుమ కుమారి, ఎంపిపి ఈడ్పుగంటి రాజామణి పాల్గొన్నారు.
మోపిదేవి: సిఎం జగన్ ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని సర్పంచి తుమ్మా సోములమ్మ కొనియాడారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ సోములమ్మ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రవి, తహశీల్దార్ కూరపాటి నవీన్‌కుమార్, ఎండిఓ శ్రీనివాసరావు, నాగాయతిప్ప సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) తదితరులు పాల్గొన్నారు.
హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం ఏ సీతారామపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ గణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ, ఎంపీపీ ఎర్రగొల్ల నగేష్, జడ్పిటిసి గంగాభవాని తదితరులు పాల్గొన్నారు. 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

తోట్లవల్లూరులో...

గుడ్లవల్లేరులో...

గన్నవరంలో...

బాపులపాడులో...

ఉద్యోగుల జీతాల సమస్యను పరిష్కరించాలి

కలెక్టర్‌కు సచివాలయ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బదిలీ అయిన గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జీతాల సమస్య పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు జి.గోపీచంద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఉమ్మడి కృష్ణాలో జూన్ 2023 లో సచివాలయ ఉద్యోగుల బదిలీ ఉత్తర్వులు నియామక అధికారి జీవో నె.5 తేదీ 25.05.2023 ప్రకారం 15 జూన్ 2023 లోపు ఇవ్వలేదు అనే కారణంతో సబ్ ట్రెజరీ అధికారులు ఉద్యోగుల జీతాల బిల్లులను మంజూరు చేయడం లేదని. దీని వలన సదరు సచివాలయ ఉద్యోగులు గత 3 నెలలు నుంచి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ బదిలీ ప్రక్రియ 15 జూన్ 2023 వరకు పొడిగిస్తూ ఇచ్చిన సర్క్యులర్ పరిగణలోనికి తీసుకుని సచివాలయం ఉద్యోగుల జీతాలు ప్రాసెస్ చేయవలసిందిగా జిల్లా ట్రెజరీ అధికారులుకు ఆదేశాలు ఇవ్వవలినదిగా కలెక్టర్ కోరడం జరిగిందన్నారు.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లా ట్రెజరీ అధికారి ఆదేశాలు ఇచ్చి జీతాలు సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రజా చైతన్య యాత్ర తలపెట్టినట్లు సిపిఎం మండల నాయకులు బేతాళ శ్రీనివాసరావు తెలిపారు. ప్రధానంగా విద్యుత్ ఛార్జీల పెంపుదలపై, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై, గ్యాస్, పెట్రోల్ ధరలు పెరుగుదల, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

రేపు అండర్-14 , 17

కబడ్డీ బాలబాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈ నెల 12వ తేదీన అండర్-14, 17 కబడ్డి బాలబాలికల కష్ణాజిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి తోట అజయ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం నందు నిర్వహించే ఈ ఎంపిక కార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల సమాచారాన్ని అకాడమిక్ మానిటరింగ్ యాప్ లో ఆన్లైన్ చేసి 12వ తేదీ ఉదయం 9 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని సూచించారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: ఆపదలో ఉన్న వారికి చేయూత అందించడమే మానవత సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన పోతునూరి కుమారి కుమారుడు సాయి విజయ ప్రసన్న తేజ పుట్టినప్పటి నుండి రెండు కాళ్లు సచ్చుపడిపోయి నడవలేని పరిస్థితి ఏర్పడింది. అతనికి వైద్య ఖర్చులు నిమిత్తం హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నుండి 5వేలతో పాటు మానవతా అధ్యక్షులు కూరెళ్ళ సుబ్బాచారి, కార్యదర్శి కళ్ళేపల్లి నారాయణరావు, అందించిన సహాయంతో కలిపి 6వేలు, మంగళవారం ఉదయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా వడ్డీ రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, పివి ఎస్ చలం, బెజవాడ శ్రీరామ్మూర్తి, చెక్కా సుబ్బారావు పాల్గొన్నారు.

13న చల్లపల్లిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-చల్లపల్లి: ఈ నెల 13న చల్లపల్లిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు చల్లపల్లి తహసిల్దార్ కే.గోపాలకష్ణ తెలిపారు. గ్రామంలోని పెద్దకళ్లేపల్లి రోడ్డులో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, కలెక్టర్ పి.రాజాబాబు పాల్గొంటారని తెలిపారు. చల్లపల్లి మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మానసిక ఆరోగ్య దినోత్సవం

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, విజయవాడ పడమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీతోడు మానసిక వికాస కేంద్రం సైకాలజిస్టు జి.అనూష మాట్లాడుతూ – మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అని కాని నేటి పరిస్థితులు వేరన్నారు. చిన్న వయస్సు నుండి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరికి సమస్యలే అని కుటుంబ సభ్యులతో సైతం గడపలేని పరిస్థితి అని అన్నారు. ఈ నేపథ్యంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైందన్నారు. నీతోడు మానసిక వికాసకేంద్రం తోడుగా ఉంటుందని, పెజ్జోనిపేటలోని ఈ కేంద్రంలో సైక్రియాటిస్టు, క్లినికల్ సైకాలజిస్ట్ అందుబాటులో ఉంటారు అని ఉచితంగా సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9490492020, అని అన్నారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్ జాకబ్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐసిఐసిఐ బ్యాంక్ ఫెస్టివ్ బొనాంజా ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పండుగ సీజన్ ప్రారంభంతో తమ కస్టమర్లకు అద్భుతమైన ఆఫర్లు, డిస్కౌంట్లు, రూ.26,000 వరకు క్యాష్‌బ్యాక్‌లతో 'ఫెస్టివ్ బొనాంజా'ను ప్రారంభించినట్లు ఐసిఐసిఐ బ్యాంక్ రీజనల్ ఇంఛార్జి ఎంఎస్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డ్‌లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐని రూపే క్రెడిట్ కార్డ్‌లు ద్వారా ఉపయోగించడం, కార్డ్‌లెస్ ఈఎంఐ ద్వారా కస్టమర్‌లు తమకు ఇష్టమైన బ్రాండ్‌ల నుండి వివిధ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఈ ప్రయోజనాలను పొందవచ్చు అని తెలిపారు. ఈ ఆఫర్‌లు బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డ్‌లను ఉపయోగించిన ఎడల నో-కాస్ట్ ఈఎంఐల రూపంలో అందుబాటులో ఉంటాయని అన్నారు.

పైడిమర్రి తెలుగువారికి గర్వకారణం

ప్రజాశక్తి - తిరువూరు : ఆజాద్ కా అమతోత్సవ్ సందర్భంగా తపాలా శాఖతో సంప్రదించి పైడిమర్రి ముఖచిత్రంతో ప్రత్యేక పోస్టల్ కవరు విడుదల చేయించి నేటికి సంవత్సరమైంది. ఈ కవరు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పైడిమర్రి పై విడుదల చేసిన కవరు ఇదే కావడం విశేషం. 2022 అక్టోబర్, 11న విజయవాడలో ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్ట్ మాస్టర్ జనరల్ డివియస్.మూర్తి ఈ కవరును విడుదల చేశారు. ప్రస్తుతం రఘునందన్ పైడిమర్రి ఇతర రచనలను పుస్తక రూపంలో తీసుకురావడానికి కషి చేస్తున్నారు. భారతదేశం నా మాతభూమి. అంటూ చేసే ప్రతిజ్ఞ రచించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు మన తెలుగు వాడు కావడం మనందరికీ గర్వకారణం. ప్రతిజ్ఞ రచన వెనుక కేవలం దేశం పట్ల విధేయత, దేశ సుసంపన్నమైన, బహువిధమైన వారసత్వానికి వారసులు కావడానికి, అర్హత పొందటానికి చేయవలసిన కషి గురించి వివే చనా, వీటన్నిటిని మించి భారతీయులందరూ కుల, మత, వర్గ, వర్గ విచక్షణ లేకుండా చూపించవలసిన సోదర భావం దేశవాసులలో పెంపొందింప చేయాలి అన్న ఏకైక సదుద్దేశం.. తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా, ఎన్టీఆర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శిగా ఉన్న రఘునందన్ ఇప్పటికే 'ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి' అనే పుస్తకాన్ని తెలుగులో, 'భారత్ మేరీ మాతభూమిహై' అనే పుస్తకాన్ని హిందీలోనూ రచించారు. పైడిమర్రి జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను పరిశోధించి రచించిన ఈ పుస్తకానికి అనేక పురస్కారాలు అందుకున్నారు.

విద్యార్థులకు ఖురాన్‌పై పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఖురాన్ అందరికీ మార్గదర్శకమని, సర్వమానవాళికి మార్గదర్శకమని యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ చైర్మన్ మహమ్మద్ దావూద్ అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో ఖురాన్ కంఠస్థ ప్రతిభా పోటీలను నిర్వహించబోతున్నామని మహమ్మద్ దావూద్ తెలిపారు. క్వార్టర్ ఫైనల్స్‌లో ఎన్నుకున్న 4 గ్రూపుల నుంచి 68 మంది 11న జరిగే సెమీస్‌కి ఎంపిక చేస్తామని, సెమీస్‌లో ఎంపికైన 4 గ్రూపుల నుంచి 33 మంది ఫైనల్స్‌కి ఎంపిక చేస్తామని వివరించారు. క్వార్టర్స్‌కి చేరుకున్న బాలబాలికలకు మెడల్, సర్టిఫికెట్, జానిమాజ్, ఖురాన్ మజీద్ బహుమతిగా ఇస్తామన్నారు. ఫైనల్స్‌లో ఏబీసీడీ గ్రూపుల నుంచి పాల్గొన్న బాల బాలికలకు రూ.20 వేలు, రూ.15 వేలు, రూ. 10 వేలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా అందిస్తామన్నారు. విజయవాడ ఆటో నగర్‌లోని ది ఆటోమొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ హాల్ వేదికగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి-విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పని చేయించడంతో పాటు పథకాలను యథావిధిగా అమలు చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్‌టిఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయవద్దు...పథకాలను యథాతదంగా అమలు చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్‌లో ధర్నా జరిగింది. దీనికి యూనియన్ జిల్లా అధ్యక్షులు పి అప్పారావు అధ్యక్షత వహించారు. సంక్షేమ బోర్డును పని చేయించాలని, పథకాలను సక్రమంగా అమలు చేయాలని, పెండింగ్ క్లైమ్‌లను చెల్లించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏ.ఒ ఇంతియాజ్ బాషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానుద్దేశించి నరసింహారావు మాట్లాడుతూ... ఎన్‌టిఆర్ జిల్లాలో సంక్షేమ బోర్డుకు వివిధ పథకాల కోసం వేలాది మంది కార్మికులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. సుమారు రెండు వేల మందికి పైగా స్క్రూటినీ జరిగిందన్నారు. కానీ వారి అకౌంట్లలో పరిహారాలు నేటికీ జమ చేయలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకొని గుర్తింపుకార్డుల కోసం వేలాది మంది కార్మికులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. ఉన్న పథకాలను నిలిపివేయడమే కాకుండా, జీఓ నెంబర్ 17 ద్వారా సంక్షేమ బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తరలించుకుపోయిందన్నారు. దీని వల్ల వేలాది మంది నిర్మాణ కార్మికులు పథకాలకు దరఖాస్తు చేసుకొని పరిహారాల కోసం కార్మిక శాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే వారు చేసే పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి వెన్నెల్లి, సిఐటియు జిల్లా నాయకులు ఎ కమల, యూనియన్ నాయకులు ఎస్ సుబ్బారెడ్డి, వివి రాజు, బి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

విద్యుత్ చౌర్యంపై తనిఖీలు

ప్రజాశక్తి - కంచికచర్ల : విద్యుత్ చౌర్యంపై ఆ శాఖ విజిలెన్స్ అధికారులు సోమవారం కంచికచర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ శాఖ విజిలెన్స్ సూపరింటెండెంట్ ఎంఎల్ ఫాన్స్ ఆధ్వర్యంలో విజిలెన్స్ ఈఈ కమల కుమారి, ఏడి నవీన్ కుమార్ తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. మొత్తం 39 బందాలుగా ఏర్పడి 3023 సర్వీసులు తనిఖీ చేశారు. ఇందులో అధికంగా లోడువాడే 282 మందిపై అధిక లోడు కేసులు నమోదు చేసి, వీరిపై అపరాధ రుసుముగా ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు జరిమానా విధించినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. విద్యుత్ సౌర్యం చేసిన వారిపై సామాజిక నేరం, అపరాధ రుసుంతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాసరావు ఇబ్రహీంపట్నం ఎడి ఈ కొండలరావు విద్యుత్ రెవెన్యూ అధికారి నాయుడు నరసింహారావు కంచికచర్ల విద్యుత్ శాఖ ఎఇ వైవి కస్తూరావు జగ్గయ్యపేట నందిగామ మైలవరం నియోజకవర్గ ఏడీలు ఏఈలు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

యానిమేటర్ల సమస్యలపై వినతి

విజయవాడ : ఏపి వెలుగు యానిమేటర్స్ (విఓఎ) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో, 36 గంటలు పాటు ధర్నాలు జరుగుతున్న, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎ.కమల మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విఓఎల సమస్యలు పరిష్కారం చేయకుండా, నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా విఓఎల సమస్యలు పరిష్కరించాలని, రాబోయేది ఎన్నికల కాలమేనని గుర్తుపెట్టుకోవాలని, ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విఓఎ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, సి బి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విఓఎల మెర్జి ఆపాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, లోకో యాప్ వర్క్ కోసం ఫైవ్ జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలి. వాలంటీర్ ఐడితో విఓఎతో పని చేయించరాదని, విఓఎ ఐడి ద్వారానే పనిచేయించాలని కోరారు. 15 సంఘాల లోపు ఉన్న విఓఎలకు, వేతనాలు చెల్లించాలని, విఓఎ మెర్జి వలన ఉపాధి కోల్పోయిన విఓఎలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి జిల్లా నాయకులు దారావతు రఘు,బి. శ్రీను పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం ఇస్తున్న యానిమేటర్స్

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఉదయభాను

ప్రజాశక్తి వత్సవాయి : పోలంపల్లి మునేటి ఆనకట్ట కొట్టుకుపోయి నష్టపోయిన తెలంగాణ రైతులను ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళ వారం తెలంగాణ రాష్ట్రం, ముదిగొండ మండలం, పెద్దమండవ గ్రామం స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్కతో,జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజుతో ఫోన్లో మాట్లాడిన అనంతరం ఎంపీపీ హరిప్రసాద్, నాయకులు బ్రహ్మారెడ్డి మరియు రైతులతో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుసమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు మునేటికి భారీ స్థాయిలో వరద నీరు రావడంతో బ్రిటిష్ హయాంలో నిర్మాణం చేసిన ఆనకట్ట కొట్టుకుపోయింది అని దీంతో డ్యాంకు కుడివైపున ఉన్న పెద్ద మండవ గ్రామానికి చెందిన 50 ఎకరాల భూమి కోతకు గురి అయిందని తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామ రైతులు వారికి నష్టపరిహారం అందించే వరకు జరుగుతున్న గండ్లు పూడ్చివేత పనులు జరగనివ్వమని అడ్డుకోవడంతో విషయం తెలుసుకుని తెలంగాణలోని పెద్దమండవ గ్రామ రైతులతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. కోతకు గురికాకుండా గండిని పూడ్చడంతో పాటు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ గండ్లు పూడ్చివేతకు ఎఫ్‌డిఆర్ ఫండ్స్ నుంచి 1.80కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అనంతరం ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్,పెనుగంచిప్రోలు మండలం పార్టీ మాజీ అధ్యక్షులు పూట్ల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, నాయకులు జంగాల వాసు,దొంగల జానకి రామయ్య ముదిగొండ ఎంపీపీ హరిప్రసాద్, పెద్దమండవ గ్రామ నాయకులు బ్రహ్మారెడ్డి, జేఈ రామ నరసింహారావు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన ఆనకట్టను పరిశీలిస్తున్న సామినేని

ప్రాథమిక పద్ధతులు నేర్పాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: విద్యార్థులకు ప్రాథమిక పద్ధతులను నేర్పించాలని స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. మంగళవారం మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలను సాధారణ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే ఇంటి వద్ద తల్లిదండ్రులకు గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ అనే పదాలతో గౌరవపబడేలా నేర్పించాలని తెలిపారు. అదే విధంగా పాఠశాలకు సంబంధించిన బాత్రూం పరిశీలించి, రికార్డుల పనితీరును చూసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటేరు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

ముగిసిన పాలకమండలి పదవీకాలం

పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద సుమారు 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు మా పాలక మండలి హయాంలో చేపట్టడం జరిగిందని ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు తెలిపారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ పాలకమండలి పదవి కాలం మంగళవారం తో ముగిసింది. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల పదవి కాలంలో అమ్మవారి ఆదాయం పెంచేందుకు కషి చేశానని, అలాగే వద్ద ఖర్చులు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కోలా. రామారావు నరసింహారావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

సమస్యలపై ధర్నా

పెనుగంచిప్రోలు : భవణ నిర్మాణ కార్మికుల సమస్యలపై సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, సైదులు, దనమ్మ పలువురు కార్మికులు పాల్గొన్నారు.

అత్యుత్తమ జాబితాలో ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అత్యుత్తమ నేత్ర వైద్య సంస్థలలో నగరంలోని ఎల్. వి.ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ అత్యుత్తమ జాబితాలో నిలిచిందని సంస్థ వ్యవస్థాపకులు గుళ్లపల్లి ఎన్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచంలోనే అగ్రశ్రేణి పరిశోధనా వైద్యులలో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రముఖంగా ఉందని తెలిపారు. తమ వద్ద ఉన్న 12 మంది వైద్య శాస్త్రవేత్తలను అత్యుత్తములుగా గుర్తించినట్లు తెలిపారు.

పురుగు యాజమాన్యంపై శిక్షణ

జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు గ్రామంలో డాక్టర్ కే.ఎల్.రావు కషి విజ్ఞాన కేంద్రం మంగళవారం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కష్ణం రాజు ఆధ్వర్యంలో పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు గురించి యాజమాన్యంపై డాక్టర్ ఎన్. రాజశేఖర్, సస్యరక్షణ రైతులకు క్షుప్తంగా వివరించారు. వేరుశనగలో వివిధ రకాల పోషక యాజమాన్యం ఆత్మ వారి సౌజన్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డా.పి.ఎన్. శివప్ర సాద్ మాట్లాడుతూ వేరుశనగ పంటలో ఎరు వుల యాజమాన్యం, జిప్సం దాతువు యొక్క ప్రాధాన్యత, భూసార పరీక్షల ఆధారిత ఎరువుల వాడకం గురించి రైతులకు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
కృష్ణాజిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) గుడివాడకు చెందిన పలువురు రైతులతో జిల్లా కలెక్టర్ పి రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంత రైతులకు చేసిన మేలును బట్టి కతజ్ఞతలు తెలిపారు. గుడివాడ బైపాస్ రోడ్డు ఎదురుగా ఉన్న షాదీ ఖానా సమీపంలోని 2 ఎకరాలు 3 సెంట్లు 2017 లో సర్వేల పేరుతో జమీందారీ భూమిక మార్చారని, తమ శాసనసభ్యులు కొడాలి నానికు తమ ఇబ్బందిని తెలియజేస్తే జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ద్వారా 22/ఏ నుంచి తొలగించి మామూలు భూమిగా తమకు పట్టాలు ఇచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎస్. కె. షమ్ము, మహమ్మద్ ఇలియాస్, ఇద్రిస్, షేక్ ఇమామ్, మురారి నరసింహారావు, ఉమర్ బేగ్, కె. బ్రహ్మం, తోట వెంకటేశ్వరరావు తదితర రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, కష్ణాజిల్లాలో దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. బాపులపాడులో 400 ఎకరాల భూమిని వెయ్యి మంది రైతులకు పట్టాలుగా ఇచ్చామని, అలాగే మచిలీపట్నం సర్కార్ తోటలోని భూమిని పట్టాలుగా ఇచ్చినట్లు తెలిపారు. రైతులు భూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రైతులకు సందేహాలు ఉంటే అధికారులను నేరుగా సంప్రదించాలని ఆయన అన్నారు.

సచివాలయ ఉద్యోగుల జిల్లా అధ్యక్షునిగా దినేష్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:
మచిలీపట్నం మండలం తాళ్లపాలెం -2 గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి

గ్రేడ్ -5 గా పని చేస్తున్న కలపాల దినేష్ తేజను గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఎండి జానీపాషా ఆదేశాలు జారీ చేసారు. సంఘం బలోపేతం కోసం, సచివాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం నిస్వార్థంగా శక్తివంచన లేకుండా పని చేయాలని జానీపాషా ఆదేశించారు. ఈ సందర్భంగా దినేష్ తేజకు పలువురు అభినందనలు తెలిపారు.

వెల్ఫేర్ స్టాంపు విధానంపై న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-గుడివాడ: స్టేట్ బార్ కౌన్సిల్ న్యాయవాదులను సంప్రదించకుండా ఏకపక్షంగా ప్రవేశపెట్టిన రూ. 20 రూపాయల వెల్ఫేర్ స్టాంపు విధానానికి వ్యతిరేకంగా స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం ఏలూరురోడ్డులోని కోర్టు సముదాయల వద్ద బార్ అసోసియేషన్ అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి చెన్నూరు వెంకటరమణ మాట్లాడుతూ స్టేట్ బార్ కౌన్సిల్ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా న్యాయవాదులకు భారంగా ఉండే 20 రూపాయల వెల్ఫేర్ స్టాంపు విధానాన్ని ప్రవేశపెట్టడం దారుణమన్నారు. స్టేట్ బార్ కౌన్సిల్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అక్టోబర్ 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు పది రోజులపాటు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ బార్ సోసియేషన్ సభ్యులు షేక్ మొహమ్మద్ రఫీ, వై.రవీంద్రనాథ్, చోరగుడి కుటుంబరావు, చెట్టుబాదుల సుర్యారావు, దాసరి సుధాకర్, కంభంపాటి రవి, మహిళా న్యాయవాదులు నాగమణి, విమల పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో యువకుడు కనబడటంలేదని మంగళవారం గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఆగిరిపల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మంచినేని వెంకటేశ్వరరావు (27) గన్నవరం మండలంలోని చిక్కవరం వచ్చి కనబడకుండా పోయాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన వెంకటేశ్వరరావు వర్క్ ఫ్రం హోమ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వంద మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో మంగళవారం చాపరాల ఝాన్సీ లక్ష్మీ జ్ఞాపకార్థం వారి కుమారుడు చాపరాల ఖాదీర్ బాబు సహకారంతో వంద మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపరాల రాజా, చాపరాల బాలాజీ, వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని బాపయ్య చౌదరి, ఆర్‌సి విజయ్‌బాబు, జంగం మోహన్‌రావు పాల్గొన్నారు.

దసరా నవరాత్రుల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 15 నుండి 23 వరకు జరిగే దసరా నవరాత్రి మహోత్సవాల గోడపత్రికను స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఆయన స్వగృహంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, ఆలయ చైర్మన్ శేషం గోపి మాట్లాడుతూ 15వ తేదీ ఎమ్మెల్యే కొడాలి నాని దంపతులచే కలశ స్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 22వ తేదీ ఆదివారం దుర్గాష్టమి రోజున అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, ఉదయం 11 గంటల అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొమ్మనబోయిన రవిశంకర్, వల్లూరు వెంకటరావు, మాజీ చైర్మన్ పెన్నేరు ప్రభాకరరావు , వైసిపి నాయకులు బడిగ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్
మచిలీపట్నం నేషనల్ కాలేజీ సమీపంలోని డంపింగ్ యార్డ్ నిర్వహణను మెరుగుపర్చాలని నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలో ఆకస్మిక పర్యటనలో భాగంగా 36వ డివిజన్‌లో పర్యటించిన ఆమె డంపింగ్ యార్డ్‌ని పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చెత్తను డంప్ చేయాలని అలాగే డంప్ చేసిన చెత్త రోడ్ల మీదకు జారకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో పర్యటించిన ఆమె పారిశుధ్య చర్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

ఆర్‌డిసి క్యాంపుకు కెయు విద్యార్థులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుంటున్న ఎన్‌సిసి విద్యార్థులు 16 ఆంధ్ర బెటాలియన్ తరపున ఏలూరులో జరిగిన ఆర్.డి.సి గ్రూప్ సెలక్షన్ క్యాంపుకు హాజరయ్యారు. ఈ క్యాంపు పది రోజులు జరుగగా విద్యార్థులను వివిధ రకాలుగా విభజించి శిక్షణ ఇచ్చారు. అనంతరం వారిలో కొంతమందిని ఎంపిక చేయడం జరిగింది. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఎం.హర్షిత (కల్చరల్స్) , లక్ష్మీ దమయంతి (డ్రిల్), హేమంత్ కుమార్ (డ్రిల్) , రఘు కుమార్ (బెస్ట్ కెడిట్), ఎమ్. బాబి అభిషేక్ (ఫ్లాగ్ ఏరియా) మరియు హిందూ కళాశాల నుంచి శ్రావణి దుర్గ , ఏఎన్ఆర్ కళాశాల, గుడివాడ నుంచి కే. శ్రీ రాజ్ శిక్షణా అనంతరం ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ సంసర్ సింగ్ అభినందించారు. ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డా. డి రామశేఖర్ రెడ్డి క్యాంపుకు హాజరై విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రదర్శన కనబరిచేలా చేశారు మరియు ఢిల్లీలో జరగనున్న ఆర్‌డిసి క్యాంప్ కి వెళ్లాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమని మరియు రిజిస్ట్రార్ డా. పి.వీరబ్రహ్మాచారి మరియు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు డా. ఆర్.విజయకుమారి అభినందించారు.

విజేతలకు అభినందన

ప్రజాశక్తి-గన్నవరం: బాలికలు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జడ్పిటిసి సభ్యులు ఏఈ రాని అన్నారు. మంగళవారం గన్నవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, యోగా పోటీల్లో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైన బాలికలను ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి, జెడ్‌పిటిసి ఎలిజబెత్ రాణి అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ క్రీడాకారులు పాటలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

కెపిటిపాలెం సర్పంచ్‌గా నాగపోతురాజు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలం కెపిటిపాలెం సర్పంచ్‌గా ఒడుగు నాగపోతురాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2021 పంచాయితీ ఎన్నికలలో వైసీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా రామాని చంద్రలంక, టిడిపి బలపరిచిన అభ్యర్థిగా ఒడుగు నాగపోతు రాజు పోటీ పడగా చెరొక రెండున్నర సంవత్సరాలు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి జానకీలక్ష్మి గ్రామ మంచయితీ సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్‌గా నాగ పోతురాజుకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నాగపోతురాజు మాట్లాడుతూ అధికారుల సహాయ సహకారాలతో గ్రామ సమస్యల పరిష్కారానికి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పదకాలు అందేలా కృషి చేస్తానని, ప్రజాసేవ చేసేందుకు తనకు ఈ అవకాశం కల్పించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సిద్ధం : జెసి

మాట్లాడుతున్న జెసి అపరాజిత సింగ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో 2023-24 ఖరీఫ్ పంటకు సంబంధించి రైతుల నుండి ధాన్యం సేకరణకు తగిన ఏర్పాట్లు చేయలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు.మంగళ వారం కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా వ్యవసాయ, సివిల్ సప్లైస్ ,ధాన్యం కొనుగోలు ఏజెన్సీ హెడ్స్, కృష్ణా జిల్లా రైస్ మిల్లర్లు మరియు ధాన్యం రవాణా కాంట్రాక్టర్లుతో ఖరిప్ ధాన్యం సేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే ధాన్యం సేకరణకు అవసరమైన మేర గోనె సంచులు ముందుగానే గోదాములలో నిల్వ చేయాల్సిందిగా రైస్ మిల్లర్ల ను ఆదేశించారు. ధాన్యం సేకరణ సజావుగా జరిగేందుకు బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని వారిని ఆదేశించారు. రైస్ మిల్లులలో గల మోయిస్చార్ మీటర్లు అన్ని కాలిబ్రేషన్ జరగాలన్నారు. రైస్ మిల్లర్లకు రావాల్సిన బకాయిలను త్వరలోనే చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీ హెడ్స్ అందరు కూడా అవసరమైన మేర సిబ్బందిని నియూకమించి రైతు భరోసా కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రములలో మోయిస్చార్ మీటర్లు, ధాన్యం విశ్లేషించు పరికరములు అన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఈ-క్రాప్ మరియు ఈకెవైసి త్వరలోనే ముగుస్తున్నందున రైతులు అందరు ఈకెవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ డాక్టర్ ఎ.శ్రీధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్ పద్మావతి, మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

స్మార్ట్, నీటి మీటర్లను తొలగించాలి

పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని 29వ డివిజన్ (మధురానగర్), 1వ డివిజన్ (గుణదల)లో మంగళవారం సిపిఎం ప్రజాపోరు పాదయాత్ర జరిగింది. వీధివీధికీ తిరుగుతూ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల సమస్య, పన్నుల భారాలు, నీటి మీటర్ల సమస్య, డ్రైనేజి, ఇతర సమస్యలను ఆయా ప్రాంతాల ప్రజలు నేతల దృష్టికి తీసుకురాగా, వాటి సాధన కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటానికి కలిసి రావాలని నాయకులు కోరారు. ప్రజలకు భారంగా ఉన్న నీటి మీటర్లను తొలగించాలని, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ పాదయాత్రలో భాగంగా 29వ డివిజన్ పసుపుతోట మొదటి లైన్‌లో స్థానిక ప్రజలతో కలిసి నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు విషయాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. మద్యపానం నిషేధం అటకెక్కిందన్నారు. కరెంటు చార్జీలు, చెత్త పన్ను, ఇతర భారాలు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వీటన్నిటిమీద ప్రశ్నిస్తే కేసులు పెట్టి, అరెస్టులు చేస్తున్నారన్నారు.

ప్రజలకు భారమైన నీటి మీటర్లు, స్మార్ట్ మీటర్లను తొలగించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మధురానగర్ లో పసుపు తోటలో 24గంటలు మంచినీటి సరఫరా అని చెప్పి, నీటి మీటర్లు ప్రారంభించారన్నారు.

నీటి మీటర్లను పరిశీలిస్తున్న సిహెచ్.బాబూరావు, రమణారావు, సరోజ, మూర్తి తదితరులు

ప్రజల తిరుగుబాటుతో కొంత వెనక్కి తగ్గారన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, కౌన్సిల్ సమావేశంలో, చట్టసభల్లో నీటి మీటర్లు పెట్టలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఇదే అంశంపై సిపిఎం బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, కాజా సరోజ, టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాంబేకాలనీలో పాదయాత్ర

బుధవారం ఉదయం 9 గంటలకు 60వ డివిజన్ వాంబేకాలనీలోని ఇ బ్లాక్ గ్రౌండ్ దగ్గర నుంచి ప్రజాపోరు పాదయాత్ర ప్రారంభమవుతుంది.

పబ్లిక్ స్థలాన్ని అద్దెకిచ్చిన నున్న పిఎసిఎస్

విజయవాడ రూరల్ : ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన సంస్థలే... పబ్లిక్ స్థలాలను ఆక్రమించి అద్దెకు ఇస్తున్న వైనం విజయవాడ రూరల్ మండలం నున్నలో వెలుగులోకి వచ్చింది. విజయవాడ - నూజివీడు ఆర్అండ్‌బి రహదారి పక్కనే, గోదాము గోడను ఆనుకుని ఉన్న స్థలంలో బేకరీకి అద్దెకు ఇవ్వడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నున్న పిఎసిఎస్ ఆధ్వర్యాన సుమారు రూ.1.41 కోట్లతో బహుళ ప్రయోజనాల గోదామును నిర్మించారు. ఆ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌ను ఇటీవల యుబిఐకు అద్దెకిచ్చారు. తాజాగా గోదాము ప్రహరీ గోడ ఎదుట, రోడ్డు పక్కన విజయవాడకు చెందిన ఒక బేకరీకి సొసైటీ అద్దెకు ఇచ్చింది. అందులో బేకరీ నిర్వాహకులు కంటైనర్ తరహాలో ఐరన్‌తో బేకరీ నిర్మాణ పనులు చేపట్టారు. అయితే రోడ్డు పక్కన స్థలాన్ని అద్దెకు ఇవ్వడంపై పలు విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంపై సొసైటీ అధ్యక్షుడు పొలారెడ్డి ప్రభాకర్ రెడ్డిని (చంద్రారెడ్డి) వివరణ కోరగా ప్రహరీ గోడ ఎదుట సొసైటీ స్థలం ఉందని, సొసైటీ ఆదాయం కోసమే దానిని బేకరీకి అద్దెకిచ్చామని తెలిపారు.

దసరా ఉత్సవాలకు వేగంగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కొండపైకి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే కుమ్మరిపాలెం నుండి కొండపైకి చేరుకునే క్యూలైన్లను కూడా టోల్ గేట్ వద్ద కూడి వైపుకు మళ్లించి ఫుట్ ఓవర్ బ్రిడ్జి పై నుండి ఘాట్ రోడ్డు మీదగా కొండపైకి చేరుకునేలా రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిల కింద నుండి కేవలం అత్యవసర వాహనాలను, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులను మాత్రమే అనుమతిస్తామన్నారు. మిగిలిన వాహనాలను ఫ్లై ఓవర్ మీదగా కుమ్మరిపాలెం వైపు నుండి గాలి గోపురం ఘాట్ రోడ్డు మీదగా కొండ పైకి చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుమారు గంట నుండి గంటన్నరలోపు దర్శనం పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్యూలైన్లలో ప్రత్యేక దర్శన టికెట్ల విక్రయిస్తున్నామని తెలిపారు. ఈఏర్పాట్ల పరిశీలనలో ఇంకా డిసిపి విశాల్గున్ని, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, అడిషనల్ డిసిపి ప్రసాద్, ఏసిపిలు హనుమంతరావు, రామచంద్రరావు, సిఐలు సురేష్ రెడ్డి, సుధాకర్, రామచంద్రరావు, ఆలయ ఇఇలు కోటేశ్వరరావు, ఎల్ రమా పాల్గొన్నారు.

సాగుభూములకు నీరులేదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన వరద ఉధతికి పోలంపల్లి ఆనకట్ట దెబ్బతిన్నది. దెబ్బతిన్న ఆనకట్ట పనులు పూర్తి చేయడంలో అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. ఆనకట్ట ఎగువన నీటి నిల్వకు తోడ్పడే కట్టలకు గండ్లు పడితే వాటికి మరమ్మత్తులు ఇంకా పూర్తి చేయని కారణంగా కాల్వలకు పూర్తిస్థాయిలో నీరు అందడం లేదు. మున్నేరు ఆయకట్టు పరిధిలో 20 వేల ఎకరాల్లో సాగవుతున్న వరి, మిర్చి తదితర పంటలకు సాగునీరు అందడంలేదు. దీంతో ఆ పంటలూ ఎండిపోతున్నాయి. పోలంపల్లి ఆనకట్ట మరమ్మతులు చేయాలని రైతు సంఘాలు, విపక్ష పార్టీలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం ఎట్టకేలకు రూ.1.80 కోట్లు మంజూరు చేసింది. కాల్వకు పడిన గండ్లు పూడ్చడం పూర్తి కాకపోవడంతో నందిగామ మండలం రామిరెడ్డిపల్లి, కొండూరు, మాగల్లు, పల్లగిరి గ్రామాలకు సాగునీరు సరిగా అందడంలేదు. దీంతో పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. సోమవరం గ్రామం వద్ద మాగల్లు -2 ఎత్తిపోతల పథకం నిర్మించారు. దీని నుండి మాగల్లు, సోమవారం, తొర్రగుడిపాడు గ్రామాలకు సాగునీరివ్వటానికి కమిటీ నిర్వాహకులు ఒక నీటి తడికి ఎకరానికి 1000 రూపాయలు వసూలు చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నందిగామ మండలం కేతవీరునిపాడు ఎత్తిపోతల పథకానికి సాగునీరు అందించడానికి ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. దీని పరిధిలోని పెద్దవరం, చెరుకుంపాలెం, లింగాలపాడు గ్రామాలకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కానీ పంటలకు సాగునీరు అందకపోవడంతో రైతులు మోటార్ల ద్వారా మిర్చి పంటలకు నీరు పెట్టుకుంటున్నారు.

సిసి రోడ్లకు మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివద్ధి బాటలో పయనిస్తోందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 4 వ డివిజన్ పరిధిలో చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలను మేయర్ భాగ్యలక్ష్మి, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రూ.49 లక్షల నిధులతో 4వ డివిజన్లో, వెటర్నరీ కాలనీ లోని 2వ క్రాస్‌రోడ్డు లో రూ.12.75 లక్షలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 3వ క్రాస్ రోడ్డులో రూ.13 లక్షలతో సిసి రోడ్డు, రూ.18 లక్షలలో బీటి రోడ్డు, ఎన్టీఆర్ ట్యాంక్ రోడ్డు నుండి వీఎంసీ పార్క్ వరకు రూ.4.98 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం సందర్భంగా స్థానిక 36 డివిజన్‌లోని హనుమాన్ పేట నిరాశ్రయుల వసతి గహంలో ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యాన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర పాలక సంస్థ అడిషినల్ కమిషనర్ (జనరల్), ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.శకుంతల పాల్గొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి నాలుగు నిరాశ్రయుల వసతి గహాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎఆర్‌హెచ్‌ఇడిఎస్ పీడీ రామకష్ణ, సర్కిల్-3 సిడిఒ జగదీశ్వరి, మెప్మా కో ఆర్డినేటర్ మహాలక్ష్మి, సోషల్ వర్కర్ నాగరాజు, రూట్స్ హెల్త్ ఫౌండేషన్, షెల్టర్ నిర్వాహకులు, కేర్ టేకర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్ మైదానంలో చేపట్టిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మతి వనం నిర్మాణ పనులను మంగళవారం విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్, ఎపిఐఐసి అధికారులు, కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నగరంలో క్రెడిట్ క్యాంపులు

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ పరిధిలోని మూడు సర్కిళ్లలో వీధి విక్రయదారులకు ప్రధానమంత్రి ఆత్మవేత్తల నిధి కింద రుణాలు మంజూరు చేసేందుకు క్రెడిట్ క్యాంపులు నిర్వహించారు. ఈనెల 7న 117 న సచివాలయం విద్యాధరపురంలో

నిర్వహించిన క్యాంపులో 455 మందికి, ఈనెల 9న ఐ.వీ ప్యాలెస్‌లో జరిగిన క్రెడిట్ క్యాంపులో 545 మందికి, ఈనెల 11న కష్ణలంక రాణిగారితోటలోని శాంపిల్ బిల్డింగ్ వద్ద జరిగిన క్రెడిట్ క్యాంపులో 476 మందికి రుణాలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైసిపి ఫ్లోర్‌లీడర్ కె.వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, సర్కిల్3 సిడిఒ ఇంచార్జి రమ్య, గల్లా పద్మావతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, గడపగడపకు మన ప్రభుత్వంలో చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష, గడపగడపకు మన ప్రభుత్వం పనుల ప్రగతిపై మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాయలయం నుండి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, నగర పాలక సంస్థ, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట మున్సిపల్ కమీషనర్లతో జూమ్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 359 క్యాంపులు నిర్వహించినట్లు చెప్పారు. వీటిలో పట్టణ ప్రాంతాలలో 102, గ్రామీణ ప్రాంతాలలో 257 క్యాంపులు నిర్వహించామన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ కార్పోరేట్ వైద్యశాలలకు చెందిన 111 మంది వైద్యులు క్యాంపులలో 64,550 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. 59,984 మందికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. 6,374 మందికి కంటి వెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి 3,085 మందికి మందులు, 2,283 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని తెలిపారు. 834 మందికి క్యాట్‌రాక్ట్ ఆపరేషన్లు నిర్వహించినట్లు చెప్పారు. జిల్లాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ పరిధిలో 1107 పనులు చేపట్టేందుకు మంజూరు అయ్యాయని, వీటిలో ఇప్పటికే 375కు పైగా పనులు పూర్తి చేశామని తెలిపారు. వివిధ దశలలో ఉన్న 572 పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈజూమ్ కాన్ఫరెన్స్‌లో డియంహెచ్‌వో డా. యం సుహాసిని, పంచాయతీరాజ్ ఎస్‌ఇ ఎ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ డివి రమణ పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 4వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 1955/2022
శ్రీమతి పోతు వెంకటరమణ మరి ఇద్దరు... వాదులు
అండ్
శ్రీమతి బలుసు సత్యవాణి, భర్త: లేటు పూర్ణచంద్రరావు, డోర్ నెం. 74-4-8/1, 6వ రోడ్డు, పండరీపురం, అశోక్‌నగర్, విజయవాడ- 520007, ఎన్‌టిఆర్ జిల్లా.
... ప్రతివాది
పై నెంబరు దావా ప్రతివాది హాజరు నిమిత్తం 01-11-2023కి వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో ఆక్షేపణలున్నచో తెలుపుకొన వలెను. లేనిచో పరోక్షములో తీర్మానించబడును.
విజయవాడ.
ది.10-10-2023
ఇట్లు
ఎం.బసవారెడ్డి,
అడ్వకేట్, విజయవాడ-2.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి
తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, ఖమ్మం మండలం, ఖమ్మం పట్టణానికి చెందిన అల్లం సుబ్బారావు తండ్రి నారాయణ, అల్లం నరసింహారావు తండ్రి నారాయణ లకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 17/1లో ఫ్లాట్ నెంబర్ 7, 8 కి సంబంధించి 0.10 సెంట్ల 101 చదరపు లింకుల ఖాళీ నివేశన స్థలం కు సంబంధించిన 1346/2008 నెంబర్ గల డాక్యుమెంట్ లు ఈనెల 5వ తేదీ మక్కపేట నుండి చిల్లకల్లు ఆటోలో వెళ్లుచుండగా డాక్యుమెంట్లు గల సంచి మార్గమధ్యలో పోయింది. డాక్యుమెంట్లు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు అందించగలరు.
ఇట్లు
అల్లం సుబ్బారావు, తండ్రి నారాయణ,
అల్లం నరసింహారావు తండ్రి నారాయణ,
ఖమ్మం పట్టణం, (మండలం), (జిల్లా),
తెలంగాణ రాష్ట్రం,
సెల్ నెంబర్ 96665 11138.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CUM 16 th ADDITIONAL DISTRICT COURT AT NANADIGAMA.
M.V.O.P.No.86/2022.
BETWEEN:
Gudisa Triveni and others. Petitioners.
And
Mila Srinivasa Rao and others.
.Respondents.
TO, [Respondent No.3.]
Liberty Videocon General Insurance Company Limited, rep, by its Branch Manager, Branch Office, Door No.40-9-76/3, AVR Arcade, 2 nd Floor, Sai Nagar, Near Benz Circle, Vijayawada.
Please take notice that the above named petitioners got filed the above M.V.O.P., for compensation against you and others and the same stands posted to 30.10.2023 for your appearance. There fore, you are hereby directed by this notice to attend before this Court on the said date at 10.30 a.m., either in person or through your advocate to answer the claim. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-K. KRISHNA RAO
Advocate, Jaggayyapeta

సమావేశంలో మాట్లాడుతున్న సీతారామదాస్

టన్ను చెరకు ధర రూ.3,064

కెసిపి యూనిట్ హెడ్ సీతారామదాస్

ప్రజాశక్తి-ఉయ్యూరు: 2023-24 సీజన్‌కు చెరకు ధర టన్నుకు రూ.3,064 రైతులకు చెల్లించనున్నట్లు కెసిపి చక్కెర కర్మాగారం ఉయ్యూరు యూనిట్ హెడ్ వై.సీతారామదాస్ ప్రకటించారు. కర్మాగార కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన చెరకు ఉత్పత్తిదారుల సంఘం నాయకుల సమావేశంలో ప్రస్తుత సీజన్కు రైతులకు చెల్లించనున్న ధరను తెలియజేశారు. టన్నుకు మద్దతు ధర 2,919కు తోడు కర్మాగారం ఇచ్చే ప్రోత్సాహక ధర రూ.145 కలిపి రూ.3,064 చెల్లించేందుకు యాజమాన్యం నిర్ణయించిందని, ఈ మొత్తానికి కర్మాగారం ఇస్తున్న టన్నుకు 400 సబ్సిడీ కలుపుకుని రూ.3,464 ధర చెల్లిస్తున్నట్లు అవుతుందని వివరించారు. 2024-2025 సీజన్కు సాంప్రదాయ పద్ధతిలో నాటిన చెరకు తోటలకు టన్నుకు రూ.400 సబ్సిడీ, యాంత్రీకరణ పద్ధతుల్లో నాటిన చెరకు తోటలకు టన్నుకు రూ.500 సబ్సిడీగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఎన్‌వి కృష్ణారావు, జొన్నల మోహన్‌రెడ్డి, వేమూరి రత్నగిరిరావు, పులి శ్రీనివాసరావు, చాగంటి తిమ్మారెడ్డి, ఎం ధనకోటేశ్వరరావు, కెసిపి జీఎం కేన్ వీవీ పున్నారావు, డిజిఎం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రుల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో ఈ నెల 15 నుండి 23వ తేది వరకు జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలను యాత్రికులు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆలయంలో మంగళవారం శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల ఆహ్వాన

పత్రికను ఆలయ కమిటీ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా జాస్తి మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ప్రతిరోజు కుంకుమార్చనలు, లలిత సమస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి జాస్తి నాని, కోశాధికారి జాస్తి ఫణిశేఖర్, సభ్యులు చిమట శ్రీనివాసరావు, పొట్ల శివలీల, జాస్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా వేణుగోపాలరావు

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం గోగినేనిపాలెం శ్రీ ఎన్జీ రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావుకు ఢిల్లీకి చెందిన మనం ఫౌండేషన్ సంస్థ వారు ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయగా హైస్కూల్ ప్రాంగణంలో అవార్డు గ్రహీత వేణుగోపాలరావుకు మనం సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ బడిగె వెంకటప్పయ్య సింహాచలం, రాష్ట్ర మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అమ్మిరెడ్డి రజని పాల్గొని వేణుగోపాలరావుకు మెమెంటో అందించి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ అభినందన సన్మాన సభలో మనం ఫౌండేషన్ సంస్థ వక్తలు మాట్లాడుతూ వేణుగోపాలరావు ఉపాధ్యాయునిగా అంకితభావంతో పనిచేస్తూ ఉన్నత స్థాయికి ఎదిగిన తీరును అందరికీ తెలియపరుస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొడాలి, శ్రీకాకుళం హైస్కూల్స్ హెడ్మాస్టర్లు మురళీకృష్ణ, అను పల్లవి భువనేశ్వరి, మల్లవోలు హైస్కూల్ పిజిటి తెలుగు ఉపాధ్యాయులు చండిక వేణు, విశ్రాంత మండల రెవెన్యూ అధికారి పి.వి.నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడితో అనర్థాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: మానసిక ఒత్తిడి ఏకాగ్రతను కోల్పోయి ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని ప్రముఖ సైక్రియాటిస్టు వి.చక్రవర్తి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఏజీ అండ్ ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను చక్రవర్తి తెలియజేశారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి పలు సూచనలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వరరావు, సెక్రటరీ సుబ్రమణ్యం, అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్, కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షతన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌వ వికాస్ పాఠశాల ప్రిన్సిపల్ కొమ్మూరి వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి ప్రపంచంలో అనేక అంశాలు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయి అన్నారు. ఈ మానసిక

అవనిగడ్డలో మాట్లాడుతున్న వెంకటేష్

ఒత్తిడి నుండి విద్యార్థులు బయటపడాలని తెలిపారు. ఒక విషయం పట్ల మనం స్పందించే తీరును బట్టి మన మానసిక స్థితిని అంచనా వేయవచ్చునని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రశ్నావళి ద్వారా విద్యార్థులు తమ మానసిక స్థితిని ఆమె అంచనా వేసుకునే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించి న ప్రిన్సిపాల్ ఉమారాణి మాట్లాడుతూ జాన్ మిల్టన్ చెప్పిన అంశాలను క్రోడీకరిస్తూ మానసిక ఆరోగ్య ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి బి సంధ్యశ్రీ, ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి ఏ వీరకుమారి, రవిబాబు పాల్గొన్నారు

నడుపూరులో మంత్రి రమేష్ పర్యటన

ప్రజాశక్తి-కలెక్టరేట్: మండలంలోని నడుపూరు సచివాలయ పరిధిలో నెరికేపాలెం, కొత్త కాలనీ, కూడూరులలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బుధవారం పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. నడుపూరులో రు.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రు.20.80 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ భవనాలను, కూడూరు గ్రామంలో రు. 23.94 నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఓటిఎస్ పథకం క్రింద నడుపూరులో లబ్దిదారులు గడ్డం ఉదయలక్ష్మి, బొందాడ శేషమ్మ తదితరులకు మంత్రి ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. నడుపూరు కొత్త కాలనీలో రోడ్లు నిర్మించాలని గ్రామస్తులు మంత్రిని కోరగా సిసి రోడ్లు వేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలో అక్కడక్కడ

వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రమేష్

రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ చారుమతి, గ్రామ సర్పంచ్ చీర్ల అనూష, పెనుమల్లి సర్పంచ్ రామానాయుడు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కాగిత వెంకటేశ్వరరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దావు భైరవలింగం, రాజులపాటి అచ్యుతరావు, ఆర్‌బికె చైర్మన్ సింగంశెట్టి రాంబాబు, ఎంపీడీవో రెడ్డయ్య పాల్గొన్నారు.

200 మందికి అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో మంగళవారం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద వితరణకి సూరే రత్న రెడ్డి, రావణమ్మ దంపతులు సహకరించారు. 200 మంది అన్న ప్రసాదాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సూరేరత్న రెడ్డిని దేవాలయ చైర్మన్ నేరుసు భూషణం సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇఓ కూచిపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-అవనిగడ్డ: నాగాయలంకలో హోటల్లో పనిచేసే యతిరాజుల దుర్గ అనే మహిళను దారుణంగా హత్య చేసిన అశ్వరావు పాలెం గ్రామానికి చెందిన రేపల్లె హేమంత్ కనక వరప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు సిఐ ఎల్ రమేష్ తెలిపారు. మంగళవారం నాగాయలంక పోలీస్ స్టేషన్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడిని మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. నిందితుడు కొంతకాలంగా కోరిక తీర్చమని వేధిస్తున్నాడని దుర్గ ఆమె భర్త ప్రకాష్ ఇటీవల అతనిని వారించడంతో కోపం పెంచుకున్న హేమంత్ దుర్గను ఆమె పని చేసే హోటల్ వద్దకు వచ్చి కత్తితో పొడిచి హత్య చేసినట్లు సిఐ తెలిపారు. దుర్గ భర్త ప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హేమంత్‌ను పులిగడ్డ వద్ద అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

నాంచారయ్య నేత్రాలు దానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని తుంగలవారిపాలెం గ్రామానికి చెందిన భోగి రెడ్డి వెంకట్ నాంచారయ్య సోమవారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు తోట పద్మ, తుంగల లక్ష్మి ప్రియ, తోట గిరిజ, తుంగల అంజని దేవి తదితరులు అంధే ప్రసాద్ ప్రోత్సాహంతో నేత్రదానం చేశారు. విజయవాడ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి వచ్చిన సిబ్బంది నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమాన్ని నాగాయలంకకు చెందిన సమరత సేవా సంస్థ నిర్వాహకులు తలసిల రవిశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మచిలీపట్నంలో...

చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు

ప్రజాశక్తి-గుడివాడ: టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మోకాలపై నిలబడి నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 28వ రోజు గుడ్లవల్లేరు టిడిపి నాయకుల దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి చిట్టిబాబు, బెల్లంకొండ ఏడుకొండలు, వి.నరసింహరావు, కొండా, ధనకోటి, సుత్తిబాబు, సత్తర్, రెడ్డి షణ్ముకం, మెక్కం నరసింహరావు తదితరులు పాల్గొన్నారు. హనుమాన్‌జంక్షన్: అక్రమ కేసులకు భయపడే ప్రసక్తేలేదని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన బాపులపాడులో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయటం ప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఉయ్యూరు: మసీదు సెంటర్లో టిడిపి నేతలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జంపాన గుర్నాధరావు, మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ ఖుద్దూస్, చిరంజీవి, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ: వైసీపీ పాలనలో నేరస్తులు బయట తిరుగుతుంటే నిరపరాధులు చరసాలలో మగ్గుతున్నారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి దర్జాగా బయట తిప్పుతున్న జగన్మోహన్‌రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి ఎటువంటి తప్పు చేయని చంద్రబాబునాయుడుకి బె యిల్ రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఓటమి భయంతోనే జగన్ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి టిడిపి సిద్ధంగా ఉన్నామన్నారు. కలెక్టరేట్ (కృష్ణా): మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో మచిలీపట్నం నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద, టిడిపి కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి పి.వి.ఫణికుమార్‌ల, నగర కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు, 46వ డివిజన్ ఇంచార్జ్ గండికోట అంజిబాబు, అంగర శ్రీను తల కిందకి కాళ్లు పైకి పెట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు ను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. గుడివాడ: టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంగళవారం అసిలేటి నిర్మల కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, అరెస్టులో దాగి ఉన్న కుట్ర కోణాలను వివరిస్తూ 11వ వార్డులో గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రిపర్తి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

జర్నలిస్టులకు రెండో విడత అక్రిడిటేషన్లు మంజూరు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో 2023-24 సంవత్సరాల కాలానికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన మీడియా జర్నలిస్టులకు రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హత కలిగిన ప్రింట్ ఎలక్ట్రానిక్, వెటరన్ జర్నలిస్టులకు రెండవ విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. అక్రిడిటేషన్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన వారు రాష్ట్ర సమాచార శాఖ ఆన్లైన్ వెబ్సైట్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవలసిందిగా కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్లు మంజూరు కాని మీడియా ప్రతినిధులు సరైన ఆధార పత్రాలు అందజేసిన యెడల తదుపరి జరిగే సమావేశంలో పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, కమిటీ సభ్యులు మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు, సహాయ కార్మికశాఖ అధికారి ఎస్. గోవింద్, మీడియా సభ్యులు ఏ. శేషుబాబు, పైడేశ్వరరావు, కె.గణేష్ కుమార్, రాజేంద్రప్రసాద్, ఎం.శ్రీకాంత్, ఉప సంచాలకులు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న నూతన ఇఓ కెఎస్ రామారావు

దుర్గమ్మను దర్శించుకున్న నూతన ఇఒ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ దేవస్థానానికి నూతన కార్యనిర్వహణాధికారిగా నియమి తులైన ఇఒ కె.ఎస్.రామారావు మంగళవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గగుడి ఇఒగా కెఎస్ రామారావుకు బాధ్య తలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి కరికాల వలవన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. కెఎస్ రామారావు బుధవారం బాధ్యతలు చేపట్ట నున్నారు. ఇప్పటి వరకు దుర్గ గుడి కార్యనిర్వ హణాధికారిగా పనిచేసిన భ్రమ రాంబను దేవాదాయ శాఖ ఎస్టేట్స్ విభాగానికి జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణను కె.ఎస్.రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు.

నగరానికి చేరుకున్న ఢిల్లీ, మహారాష్ట్ర జట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు మంగళగిరి, మూలపాడులోని క్రికెట్ స్టేడియంలలో బీసీసీఐ అండర్ 19 పురుషుల అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగానే మంగళవారం ఢిల్లీ, మహారాష్ట్ర జట్లు మంగళగిరి స్టేడియంకు చేరుకున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన జట్ల కెప్టెన్లు ఆర్. వఘెలా, కిరణ్ కార్మెల్, చీఫ్ కోచ్ లు జస్వంత్ రాయ్, అజయ్ చవాన్ పర్యవేక్షణలో మంగళగిరి స్టేడియంలో ప్రాక్టీస్ ముమ్మరంగా నిర్వహించారు. హైదరాబాద్, ఉత్తరాఖండ్, మేఘాలయ, బెంగాల్ రాష్ట్రాలకు చెందిన జట్లు మూలపాడులోని స్టేడియంలో ప్రాక్టీస్ చేశారు.

ప్రాక్టీస్ చేస్తున్న క్రికెట్లు జట్లు

ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - మైలవరం : అండర్ 19 సాఫ్ట్‌బాల్, బేస్బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని కే కనకదుర్గ మంగళ వారం తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన విజయవాడలో అండర్ 19 ఉమ్మడి కష్ణాజిల్లా జట్ల ఎంపిక జరిగిందన్నారు. ఈ ఎంపికలో తమ పాఠశాలకు చెందిన వై.సందీప్, ఎం.కార్తీక్‌లు సాఫ్ట్బాల్‌లో, బేస్ బాల్‌లో పి.సందీప్ కుమార్, టి.అఖిల్, పి.విగ్నేష్, బి.నాగ చరణ్, డిహెచ్‌బి సాయి కుమార్లు ఎంపికయ్యారన్నారు. త్వరలో కడప జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ నెల 8న కష్ణాజిల్లా కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్‌బి 18 ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికలో బి.మౌనిక, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు.

వాటర్ ట్యాంక్ మరమ్మతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లోని పోతిన ఆదెయ్య స్ట్రీట్ కొండపైన గల వాటర్ ట్యాంక్ మరమ్మత్తుల నిమిత్తం సుమారు రూ.20 లక్షలతో కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ మంగళవారం పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ 51వ డివిజన్ పరిసర ప్రాంత ప్రజలందరికీ ఈ ట్యాంక్ ద్వారా మంచినీరు సరఫరా అవుతు ప్రజల దాహార్తి తీరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్-1 ఇఇ నారాయణ మూర్తి, ఏఇ రామకష్ణ, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సెక్రటరీలు, వాలంటీర్లు స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఉత్సాహంగా సాంస్కృతిక సంబరాలు

అలరించిన కోలాటాలు - ప్రత్యేక ఆకర్షణగా బతుకమ్మ ఆట పాట - ఆకట్టుకున్న శాస్త్రీయ, జానపద నృత్యాలు

బతుకమ్మ పండుగను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : మహిళలు, బాలబాలికల్లో ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సాంస్కృతికోత్సవాలు ఎంతో దోహదం చేస్తాయని పలువురు మహిళా ప్రముఖులు అన్నారు. నగరంలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ఆడిటోరియంలో మంగళవారం దసరా సాంస్కృతికోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దసరా సాంస్కృతికోత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.స్వరూపరాణి అధ్యక్షతన సభలో సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పద్మజ, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుభట్ల కృష్ణవేణి, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి రష్మి, ప్రముఖ ఆర్టిస్ట్ అమృపాలి పార్వతి మాట్లాడుతూ మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా కలిసి నడిచిననాడే సమాజం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్ సెక్రటరీ పి.జ్యోత్స్న, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎన్.విద్యా కన్నా, ప్రముఖ రచయిత్రి వేమూరి సత్యవతి, భారత మహిళా మండలి బాధ్యులు సూర్య కామేశ్వరి, సాహితీ సంస్థ నిర్వాహకులు కె ఉషారాణి, చిత్రకారిణి ఎ.సంధ్యారాణి, సుహృప్తి నాయకులు భారతీదేవి, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ హరితాదేవి, హైకోర్టు అడ్వకేట్ మాగంటి అనూరాధ, రిటైర్డ్ వ్యవసాయాధికారి ఝాన్సీలక్ష్మి, ఎంబివికె శిక్షణా కేంద్రం మహిళా విభాగం బాధ్యులు పి.విజయ, ఆక్వాడెవిల్, ఉత్సవాల కమిటీ సభ్యులు విజయశ్రీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కళాకతులు

ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్లో సుమారు 30 మంది మహిళలు, యువతులు 100కి పైగా కళాకతులను ప్రదర్శనకు ఉంచారు. విజయవాడకు చెందిన ప్రముఖ సీనియర్ క్రాఫ్ట్ ఆర్టిస్ట్ అనుమకొండ సరోజినీదేవి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా ఈ కార్య క్రమ నిర్వ హణకు కృషి చేసి న ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఉమెన్ వింగ్ కో ఆర్డినేటర్ సంధ్యారాణిని ఉమెన్‌వింగ్ ఇన్చార్జి ఆమ్రపాలి ఘనంగా సత్కరించారు. జాషువా సాంస్కతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు పర్యవేక్షించగా, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, కో కన్వీనర్ గిరిధర్ అరసవల్లి, కార్యక్రమ నిర్వాహకుడు స్ఫూర్తి శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ సభ్యులు స్వాతి పూర్ణిమ, శ్రావణ్ కుమార్, టీం సభ్యులు లక్ష్మీ సువర్చల, భవాని, రేష్మా, రజియా, రిజ్వాన, రమ్య పాల్గొన్నారు.

దసరా సందడి ముందే వచ్చిందా !!

దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో 'దసరా సాంస్కృతికోత్సవాలు' పేరుతో నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కోలాటం, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యాలు, బతుకమ్మ ఆట పాటలతో ఈ ఉత్సవాలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. సుమారు 27 మహిళల కోలాట బృందాల నృత్యాలు మన సాంప్రదాయలను గుర్తుచేస్తూ సాగాయి. ఒకేసారి వందల సంఖ్యలో మహిళలు లయ బద్ధంగా కోలాటం చేస్తూ, వివిధ పాటలతో అలరించారు. ఆంధ్రా లయోలా, పిబి సిద్ధార్థ, సిద్ధార్థ మహిళా, నలంద, కెబిఎన్ కళాశాలల విద్యార్థినులు జానపద, శాస్త్రీయ నృత్యాలను చక్కగా ప్రదర్శించారు.

విజేతలు వీరే..

శ్రీ ఆంజనేయ కోలాట భజన మండలి ప్రథమ స్థానం, లక్ష్మీ నరసింహ కోలాట భజన మండలి ద్వితీయ స్థానం, గాయత్రి టీమ్ మూడో స్థానం సాధించాయి. క్లాసికల్ డ్యాన్స్‌లో అనూష టీమ్ ప్రథమ స్థానం, లయోలా కళాశాల టీమ్ ద్వితీయ స్థానం పొందాయి. ఫోక్ డ్యాన్స్‌లో పిబి సిద్ధార్థ కళాశాల జట్టు ప్రథమ, హారిక ఎలైట్ టీమ్ ద్వితీయ, వై.వి.రావు టీమ్ తృతీయ స్థానాలు సాధించాయి.

ప్రత్యేక ఆకర్షణగా బతుకమ్మ

సాంస్కృతిక ఉత్సవాల్లో బతుకమ్మ ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు రెండు గంటలపాటు ఈ కార్యక్రమం జరిగింది. సాయంత్రం జరిగిన తొలిరోజు ముగింపు కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బాయన వెంకట్రావు పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో ఎంబి విజ్ఞాన కేంద్రం నిర్వహణ కమిటీ కార్యదర్శి పి.మురళీకృష్ణ, కన్వీనర్ కె.స్వరూపరాణి, సభ్యులు జి.జ్యోత్స్న, ఎన్.విద్యాకన్నా, వి.సత్యవతి, పి.విజయ, ఎ.సంధ్యా రాణి, కె.ఉషారాణి, కె.సరోజ పాల్గొన్నారు.

నేడు శాస్త్రీయ నృత్యాలు

దసరా సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం రాఘవయ్యపార్కు వద్ద గల ఎంబి విజ్ఞాన కేంద్రం చుక్కపల్లి ఆడిటోరియంలో మధ్యాహ్నం 2 గంటల నుండి శాస్త్రీయ నృత్యాలు (డాన్స్ అకాడమీలు), దాండియా, పంజాబీ, రాజస్తానీ నృత్యాలు, లఘు నాటికల ప్రదర్శనలు, అభ్యుదయ గీతాల ఆలాపన తదితరాలు ఉంటాయి. ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి రెండో రోజు ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ ప్రత్యేక నృత్య కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెర్ప్ సిఇఒ ఎమ్‌డి.ఇంతియాజ్ పాల్గొంటారు.

ఆకట్టుకునేలా నృత్యం....

కళాకృతులను చూస్తున్న దృశ్యం

ఉత్సాహంగా సాగిన కోలాటం

సాంప్రదాయం నృత్యం

బహుమతులందుకున్న విజేతలు...

మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.